

యాదగిరిగుట్ట : సైదాపురంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు, కేంద్ర బలగాలు

## ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు ఫ్లాగ్ మార్చ్

- కలెక్టర్ హనుమంత్ కే జెండగే

యాదగిరిగుట్ట, నవంబర్ 1 : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజల్లో భద్రత, విశ్వాసాన్ని పెంపొందించేందుకే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హనుమంత్ కే జెండగే అన్నారు. బుధవారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురంలో యాదగిరిగుట్ట పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఓటర్లకు సీ విజిల్, టోల్ ఫ్రీం నంబర్ 1950పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. ఓటర్లు నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. డీసీపీ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ ఎవరైనా దాడులకు పాల్పడితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం చేరవేయాలన్నారు. అనంతరం గ్రామంలో పోలింగ్ బూత్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్‌ఓ వీరారెడ్డి, ఏసీపీ శివ రాంరెడ్డి, సీఐలు రమేశ్, సురేందర్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, డీటీ నర్సింహారావు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

### నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

ఆలేరు, నవంబర్ 1 : నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే రిటర్నింగ్ అధికారులకు సూచించారు. బుధవారం ఆలేరు తాసీల్దార్ కార్యాలయంలో పలు సూచనలు చేశారు. అంతకుముందు ఆలేరు ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, అధికారులు ఉన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**PLOT FOR SALE**
★ Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**BUSINESS OFFER**
★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324-All

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**PLOT FOR SALE**
★ DTCP & RERA అప్రూవ్డ్ భువనగిరి-నల్గొండ హైవేకు ఆనుకొని RRR & న్యూ స్టేట్ హైవేకు అతి దగ్గరలో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్లాట్లు కలవు. 9010054236.
NT-320730

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


## బీఆర్‌ఎస్ పాలనలోనే

## ఇంటింటికీ సంక్షేమ పథకాలు

ఎన్నికల హామీలన్నీ అమలు చేశాం

మరింత అభివృద్ధికి మరోసారి అవకాశం ఇవ్వండి

- రైతులను పట్టించుకోని కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు
- బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆత్మకూరు(ఎం) మండలంలో ఎన్నికల ప్రచారం



పుల్లాయిగూడెంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ ఉప సర్పంచ్ రమేశ్, నాయకులు

ఆత్మకూరు(ఎం), నవంబర్ 1 : బీఆర్‌ఎస్ పాలనలోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, గత ఎన్నికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని.. మరింత అభివృద్ధి కోసం తనను మరోసారి ఆశీర్వదించాలని ఆలేరు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పుల్లాయిగూడెంలో ఆమె ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకున్నారని, వారికి ఓటు అడిగే హక్కులేదన్నారు. ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు బీమా, రుణమాఫీని అందజేసి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. మరో సారి అవకాశం కల్పిస్తే ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పుల్లాయిగూడెం ఉప సర్పంచ్ రమేశ్‌తో పాటు 20 మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం మండలంలోని కూరెళ్ల, రాఘవాపురం, దుప్పల్లి నర్సాపురం, లింగరాజ్‌పల్లి, పల్లెర్ల, సిద్దాపురం, తుక్కాపురం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు బూడిద భిక్షమయ్యగౌడ్, డీఎల్‌డీఏ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ మోతె సోమిరెడ్డి, కెహెచ్‌ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సర్పంచులు బాషబోయిన ఉప్పలయ్య, పెసరు గిరిజ, నాయిని నరసింహారెడ్డి, దొండ కమలమ్మ, ఎంపీటీసీ అండాలు, బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్, నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, పురుషోత్తంరెడ్డి, భానుప్రకాశ్, యశ్వంత్, నర్సయ్య పాల్గొన్నారు.



ఆత్మకూర్ మండలం కూరెళ్లలో నిర్వహించిన ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు

### కోమటిరెడ్డి బ్రదర్స్‌కు బుద్ధి చెప్పాలి

- బీఆర్‌ఎస్ రాష్ట్రనాయకుడు రామచంద్రారెడ్డి

కొమటిరెడ్డి బ్రదర్స్ మాయమాటలు నమ్మి ఇన్నేండ్లు కాంగ్రెస్ ఉండి మోసపోయానని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్గొని మాట్లాడుతూ.. ఎంపీ కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏఒక్క గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయలేదని, రాజగోపాల్‌రెడ్డి తన కాంట్రాక్టర్ పనుల కోసం బీజేపీ నాయకులకు గులాంగిరిగా మారాడని విమర్శించారు. కొమటిరెడ్డి బ్రదర్స్‌కు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధిచెప్పాలని కోరారు. ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

### జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం



ఆలేరు రూరల్ : రాఘవాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ రాంప్రసాద్

ఆలేరు రూరల్, నవంబర్ 1 : బీఆర్‌ఎస్ ఆలేరు ఎమెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మామిడాల అంజయ్య, పరిదె సంతోష్, ఆరె బాలరాజ్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మండల సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్‌గౌడ్, మహేంద్ర యువసేన మండలాధ్యక్షుడు బిల్లకుదురు రాజు, గజ్జెల రాజు, ఎర్రగోకుల రాజు, చంద్రయ్య, మహేశ్ పాల్గొన్నారు.



రాజాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ మండల సెక్రెటరీ జనరల్ భాస్కర్‌గౌడ్

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కుక్కదువ్వు ఉపేందర్, భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదె బాలనర్సయ్య, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, బండి మహేశ్ గౌడ్, కట్ట శ్రీకాంత్ గౌడ్, కుక్కదువ్వు గణేశ్, రామకృష్ణ, పాండు, సత్తిరెడ్డి, శాంతాచారి, గురువారెడ్డి పాల్గొన్నారు.



బొమ్మలరామారంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### కాంగ్రెస్ గూండాల హత్యాయత్నం దుర్మార్గం

- బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్

ఆలేరు, నవంబర్ 1 : బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కాంగ్రెస్ గుండాలు హత్యాయత్నానికి పాల్పడడం దుర్మార్గమైన చర్య అని బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు పుట్ట మల్లేశ్‌గౌడ్ అన్నారు. బుధవారం ఆలేరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతోనే ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని, ఇంతటి దుర్మార్గపు చర్యను ఖండిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోరెడ్డి శీను, కౌన్సిలర్ రాములు, బాలస్వామి, ఆలేరు మాజీ సర్పంచ్ మురళి, వెంకటేశ్, వెంకటేశ్, శీను, అశోక్, మురళి, సంపత్, శ్రవణ్ పాల్గొన్నారు.